ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢ ಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003

**KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD, MALLESWARAM, BANGALORE - 560 003**

**ఎస్.ఎస్.ఎల్.సి సప్లిమెంటరీ పరీక్ష – 2021**

**S.S.L.C SUPPLEMENTARY EXAMINATION – 2021**

## పత్రిక / Paper – 02

**విషయం : ప్రథమ భాష + ద్వితీయ భాష + తృతీయ భాష / ఎన్.ఎస్.క్యూ.ఎఫ్**

**Subjects : First Language + Second Language + Third Language / NSQF**

## Key Answers

ಉತ್ತರಗಳ ಸಂಕೇತ

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04L | Code No. : 04L

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 40+40+40=120] | [Total No. of Questions : 40+40+40=120

### ప్రథమ భాష తెలుగు

**సూచనలు :** ఈ ప్రశ్న పత్రికలో ప్రతిప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వబడినవి. సరియైన జవాబును OMR జవాబు పత్రికలో బ్లాక్ లేదా బ్లూ పెన్‌తో శేడ్ చేయాలి. **[40 × 1 = 40]**

**1)** కల్పనా చావ్లా ముద్దు పేరు

A) మెంటు B) మొంటు

C) మింటు D) ముంటు

Ans : (B) మొంటు

**2)** కల్పన జన్మ స్థలం

A) కర్నాల్ B) కర్నూల్

C) ముల్తాన్ D) చండీఘడ్

Ans : (A) కర్నాల్

**3) సామెతలు ఇన్ని రకాలు**

A) ఆరు B) ఐదు

C) ఏడు D) రెండు

Ans : (D) రెండు

**4) సామెతను కన్నడంలో ఇలా పిలుస్తారు**

A) పళమొళి B) సూక్తి

C) గాదె D) ప్రావెర్బ్

Ans : (C) గాదె

**5) జ్ఞాన పీఠ బహుమతిని ఎక్కువ సార్లు పొందిన భాషా సాహిత్యం**

A) తెలుగు B) కన్నడ

C) తమిళం D) మళయాలం

Ans : (B) కన్నడ

**6) కంబార పేదరిక సమయంలో ఆదుకున్న ఆప్తమిత్రుడు వీరు**

A) కృష్ణమూర్తి B) బాలప్ప

C) దానప్ప D) గోవిందరాజు

Ans : (C) దానప్ప

**7) వికటించిన మానవ నాగరికతకు నిలువెత్తు సాక్ష్యాలు వీరు**

A) బంధువులు B) మిత్రులు

C) బిడ్డలు D) వృద్ధులైన తల్లిదండ్రులు

Ans : (D) వృద్ధులైన తల్లిదండ్రులు

**8) తండ్రి సుఖం కోసం జీవితాంతం బ్రహ్మచారిగా గడిపిన వారు**

A) రాముడు B) భీష్ముడు

C) గరుత్మంతుడు D) శ్రవణ కుమారుడు

Ans : (B) భీష్ముడు

**9) పాండవుల పెద తండ్రి వీరు**

A) విదురుడు B) భీముడు

C) ధృతరాష్ట్రుడు D) సూరసేనుడు

Ans : (C) ధృతరాష్ట్రుడు

**10) దుర్యోధనునికి వీరి పట్ల ఈసు ఎక్కువ**

A) భీముడు B) అర్జునుడు

C) ధర్మరాజు D) నకులుడు

Ans : (A) భీముడు

**11) ఆంధ్ర కవితా పితామహుడు వీరు**

A) నంది తిమ్మన B) తెనాలి రామలింగడు

C) సూరన D) అల్లసాని పెద్దన

Ans : (D) అల్లసాని పెద్దన

**12) 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని పలికిన వారు**

A) అయ్యలరాజు రామభద్రుడు B) అప్పాజీ

C) శ్రీకృష్ణదేవరాయలు D) నంది తిమ్మన

Ans : (C) శ్రీకృష్ణదేవరాయలు

**13) కర్షకుడని వీరినంటారు**

A) రైతు B) రాజు

C) మంత్రి D) సైనికుడు

Ans : (A) రైతు

**14) త్రిజట కలలో రాముడిలా వస్తున్నట్లు కనిపించాడు**

A) గుర్రం మీద B) ఏనుగు మీద

C) ఒంటె మీద D) వృషభం మీద

Ans : (B) ఏనుగు మీద

**15) రంగనాథ రామాయణాన్ని రచించినవారు**

A) వాల్మీకి B) గోనబుద్ధారెడ్డి

C) ఎర్రన D) మొల్ల

Ans : (B) గోనబుద్ధారెడ్డి

**16) సోమేశ్వర శతకర్త వీరు**

A) శరభాంకుడు B) అల్లంరాజు రంగసాయి

C) వడ్డాది సుబ్బరాయ కవి D) కలుగోడు అశ్వత్థరావు

Ans : (D) కలుగోడు అశ్వత్థరావు

**17) తాను కష్టాలు పడుతున్నా ఇతరులకు కీడు చేయని వాడు**

A) ధైర్యవంతుడు B) దౌర్జన్యవంతుడు

C) సద్గుణవంతుడు D) దుర్జనుడు

Ans : (C) సద్గుణవంతుడు

**18) ఆడిన మాట తప్పితే అధోగతి కలుగుతుందని పలికిన వారు**

A) దూడ B) పులి

C) మేక D) ఆవు

Ans : (D) ఆవు

**19) వజ్రనాభుడు వీరి వల్ల వరాలు పొందాడు**

A) బ్రహ్మ B) విష్ణువు

C) మహేశ్వరుడు D) కృష్ణుడు

Ans : (A) బ్రహ్మ

**20) ఇంద్రుడు, వజ్రనాభుల సమస్యను పరిష్కరించమని వీరి వద్దకు వెళ్ళారు**

A) బ్రహ్మ B) కృష్ణుడు

C) కశ్యపుడు D) ధృతరాష్ట్రుడు

Ans : (C) కశ్యపుడు

**21) పాండవులున్న వనం పేరు**

A) ద్వైత వనం B) అద్వైత వనం

C) దిండి వనం D) తపోవనం

Ans : (A) ద్వైత వనం

**22) దుర్యోధనాదులు తన తండ్రి వద్దకు గోవుల కాపరిని తీసుకు వచ్చారు. అతని పేరు**

A) సుమంగ B) సమంగ

C) సుమంగళి D) మంగ

Ans : (B) సమంగ

**23) ప్రభావతీ ప్రద్యుమ్నము రచించినవారు**

A) నంది తిమ్మన B) పెద్దన

C) తెనాలి రామకృష్ణుడు D) పింగళి సూరన

Ans : (D) పింగళి సూరన

**24) భువన విజయం వీరి ఆస్థానం**

A) పెదకోమటి వేమారెడ్డి B) రాజ రాజ నరేంద్రుడు

C) శ్రీకృష్ణదేవరాయలు D) మనమ సుద్ది

Ans : (C) శ్రీకృష్ణదేవరాయలు

**25) కావ్య కుసుమాలు రచించిన వారు**

A) డా|| బోయి భీమన్న B) గోన బుద్ధారెడ్డి

C) దేవులపల్లి రామానుజరావు D) నంది తిమ్మన

Ans : (A) డా|| బోయి భీమన్న

**26) లంక ఇక్కడ కూలింది**

A) నేలపై B) సముద్రంలో

C) ఆకాశంలో D) పడవపై

Ans : (B) సముద్రంలో

**27) పుణ్యకాలం - ఇది ఈ సమాసమగును**

A) ద్వంద్వ సమాసం

B) తత్పురుష సమాసం

C) ద్విగు సమాసం

D) కర్మధారయ సమాసం

Ans : (D) కర్మధారయ సమాసం

**28) విక్రమోన్నతులు - ఇది ఈ సంధి యగును**

A) గుణ సంధి

B) సవర్ణదీర్ఘ సంధి

C) వృద్ధి సంధి

D) యణాదేశ సంధి

Ans : (A) గుణ సంధి

**29) సుమిత్రాదేవి కుమారుడు**

A) రాముడు

B) లక్ష్మణుడు

C) ధనుంజయుడు

D) భీముడు

Ans : (B) లక్ష్మణుడు

**30) గుణం - వికృతి పదం**

A) గునం

B) గొనం

C) గొణం

D) గున్నం

Ans : (B) గొనం

**31) జాబు, జవాబు - ఈ పదాలకు నానార్థములనిచ్చు పదం**

A) తూర్పు B) పడమర

C) దక్షిణం D) ఉత్తరం

Ans : (D) ఉత్తరం

**32) వంకాయ, టెంకాయ, దొండకాయ, బెండకాయ ఇందులో గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి**

A) వంకాయ B) టెంకాయ

C) దొండకాయ D) బెండకాయ

Ans : (B) టెంకాయ

**33) గుణములను తెలుపునది**

A) విశేషణం B) అవ్యయం

C) క్రియ D) సర్వనామం

Ans : (A) విశేషణం

**34) కిన్, కున్, యొక్క, లోన్, లోపల - ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు**

A) తృతీయా B) చతుర్థీ

C) పంచమీ D) షష్ఠీ

Ans : (D) షష్ఠీ

**35) ఇ, టి, తి లను ఇలా అంటారు**

A) త్రికములు B) గుణములు

C) ఔప విభక్తులు D) వృద్ధులు

Ans : (C) ఔప విభక్తులు

**36) రత్నాకరం - దీనికి అర్థం**

A) కాలువ B) బావి

C) కాసారం D) సముద్రం

Ans : (D) సముద్రం

**37) చంపకమాల నందు ఈ గణములుండును**

A) భ, ర, న, భ, భ, ర, వ B) న, జ, భ, జ, జ, జ, ర

C) స, భ, ర, న, మ, య, వ D) మ, స, జ, స, త, త, గ

Ans : (B) న, జ, భ, జ, జ, జ, ర

**38) ఉన్న దాని కన్నా అధికం చేసి చెప్పే అలంకారం**

A) అతిశయోక్తి B) స్వభావోక్తి

C) ఉత్ప్రేక్ష D) శ్లేష

Ans : (A) అతిశయోక్తి

**39) ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదు. ఇది దీనికి సంబంధించిన సామెత**

A) వ్యవసాయానికి B) వైద్యానికి

C) సంప్రదాయానికి D) కాలానికి

Ans : (B) వైద్యానికి

**40) తల్లి దండ్రులకు రాసే లేఖలో తల్లిదండ్రులను ఇలా సంబోధిస్తారు**

A) గౌరవనీయులైన B) ప్రియమైన

C) ప్రియాతి ప్రియమైన D) పూజ్యనీయులైన

Ans : (D) పూజ్యనీయులైన